జీవించడం కోసమే జీవితమనుకున్న ఆమె తీసుకున్న నిర్ణయం?

# నన్నర్థం చేసుకోండి

తనికెళ్ల కళ్యాణి కథ

''వసంతా! ఓ వసంతా! ఎక్కడున్నావే? త్వరగా రా!'' పెద్ద గొంతుకతో కామేశ్వరమ్మ కేకపెట్టింది. బట్టలు డాబామీద ఆరవేస్తున్న వసంతలక్ష్మికి తల్లి పిలుపు వినబడడంతో అక్కడనుండే బదులు పలికింది.

ఏం పిల్లో, ఏమిటో, ఎక్కడికక్కడే పరధ్యానం. నాలుగు పనులూ చురుకుగా చక్కబెట్టకపోతే నేను మాత్రం ఎంతకని చావను. విసుగు, కోపం మేళవించిన గొంతుకతో గట్టిగా అనుకుంది. ఆవిడకి చేతిలో పని వెంటనే అందుకోకపోతే చిరాకు.

''లక్ష్మీ క్షీరసముద్ర రాజు తనయాం...'' భర్త శ్రావ్యంగా మంత్రపుష్పం చదవడం వినబడేసరికి, చేస్తున్నపని వదిలి, ఆవిడ వెంటనే దేముడి గదిలోకి పరుగెత్తింది. మామూలుగానే నాలుగు అక్షింతలు, పువ్వులు తీసి ఆయన చేతిలో పడేశారు. డాబామీద బట్టలు ఆరవేయడమైపోయినా, తల్లి విసుక్కుంటున్నా, వసంత వెంటనే క్రిందికి రాలేదు. ప్రక్క ఇంటివాళ్ల వంట ఇంటివైపు చూస్తూ నిలబడింది.

''ఈ పచ్చడిలో ఉప్పు అసలుసరిపోలేదు. హడావుడిగా ఏదో చేసి నా మొహాన్న పడేస్తావు'' సారథి పద్మతో నిష్ఠూరంగా అంటున్నాడు. పద్మ అనుమానంగా అతడివైపు చూసింది.

''నేను బాగానే వేశానండీ! తక్కువైందేమో, కలుపుకోండి'' అంటున్నాడు. పద్మ అనుమానంగా అతడివైపు చూసింది.

''నేను బాగానే వేశానండీ! తక్కువైందేమో, కలుపుకోండి'' అంటూ చెంచాతో తీసి కంచంలో ప్రక్కగా వేయబోయింది.

''ఆ... ఆగాగు అలా పడేస్తే ఎంత తగ్గిందో నాకేం తెలుస్తుంది? ఇది తినిచూసి అప్పుడు



వెయ్యి'' అంటూ భార్యనోట్లో కొబ్బరిపచ్చడి ముద్ద పెట్టాడు. కినుకగా అతడివైపు చూసినా, ఆ ముద్దను తినక తప్పలేదామెకి. సారధి ఆమెను చూస్తూ చిలిపిగా నవ్వాడు

ఒకవైపు ఆఫీసుకి టైమైపోతున్నా మీ సరాగాలు మానరు. నిజంగా ఉప్పు తగ్గి విసుక్కుంటున్నారని భయపడ్డాను. అన్నీ ఎత్తులే'' అంటున్న భార్యను నవ్వుతూ చూస్తూ ''ఉప్పు కాస్త తగ్గితే

భయమెందుకోయ్. నా కోపం ఎలా పోగొట్టాలో నీకు తెలుసుకదా'' అంటూ పరిహాసమాడసాగాడు.

ఏ పరిహాసాలూ లేకపోతే భార్యాభర్తల మధ్య సంసార జీవితం చప్పగా వుంటుందంటాడు సారధి. ఎప్పుడూ ఏదో ఒక లోపం చూపించి కూరముద్దో, పచ్చడి ముద్దో తనతోపాటు భార్యకి తినిపించకపోతే అతడికి ఆ పూట ఏమీ భోజనం చేసినట్లే వుండదు. అప్పటికి కానీ అతడి భోజనం పూర్తవదు.

పైకి విసుక్కున్నా పద్మ కళ్లల్లో భర్తపట్ల ప్రేమ, ఆరాధనా కొట్టవచ్చినట్లు కనిపిస్తూనే వుంటాయి. ''ఏయ్ మొద్దూ! అన్నీ మరచిపోవడమే, ఇలాగైతే ఈ పూట ఆఫీసుకి సెలవు'' సారధి స్ట్రైక్ చేస్తున్నట్లు అనడం వినిపిస్తూనే వుంది.

ఆఫీసుకి వెళ్లిపోతున్న భర్తను చూస్తూ పావుగంట నిలబడ్డాక అప్పుడు పద్మ తీరికగా ఇంట్లోకి వస్తుంది. వాళ్ల మాటలు, సన్నిహిత్వం వసంతకి చిరపరిచతములే. వాళ్లకి తను కనబడకుండా చీరలు అడ్డుగా ఆరవేసి, పిట్టగోడ ప్రక్కనుండి గమనిస్తుంది. వాళ్ల మాటలు విని నవ్వుకుంది.

''వసంతా! ఇంకా అక్కడే వున్నావా? పూజైపోయింది, అయ్యో నాన్నగారు భోజనానికి వస్తారు అన్న ధ్యాసయినా లేదేమిటే?'' తల్లి మాటలతో వసంత ఈ లోకంలోకి వచ్చింది. గబగబా క్రిందికి పరుగుతీసింది. కూతురిని చూస్తే ఆవిడకి చిరాకు వేసింది.

అదే గమనించని దానిలాగా వంటిల్లు తుడిచి తండ్రికి, అన్నగారికి కంచాలు వేసింది. ''ఔనే వసంతా! ఆ బట్టలు తర్వాత ఆరవేయవచ్చునుకదే! అసలే ఆయన ఆకలికి ఆగలేరు. వాడికి చూస్తే ఆఫీసు టైము అయిపోతోంది. నువ్వు చూస్తే రావు'' నిష్ఠూరంగా సాధింపుగా కూతురితో అంది కామేశ్వరమ్మ.

''వదినని పిలిచి వేయమనవచ్చునుకదా!'' అని చిరాకుగా అంటూ మంచినీళ్లు, ఉప్పు అన్నీ తెచ్చి తల్లి దగ్గర పెట్టింది. పట్టు పంచె విప్పి, మడి పంచ కట్టుకుని, అగ్నిహోత్రులు వంటింట్లోకి రావడంతో వసంత ప్రక్కకి తప్పుకుంది. తండ్రి అంటే ఆమెకి భయం. సాధ్యమైనంత వరకూ ఆయన ఎదుట పడదు.

తండ్రి, అన్నగారు భోజనం చేస్తూ ఏవో మాట్లాడుకుంటున్నారు. అవసరమైనవన్నీ అందుబాటులో పెట్టినా దేనికో దానికి కామేశ్వరమ్మ వసంతని పిలుస్తూనే వుంటుంది. ఆవిడ పిలవగానే రాకపోతే తండ్రి చిరాకుగా, కోపంగా చూస్తాడు. అందుకే భోజనాలయ్యేవరకూ దగ్గరలోనే వుంటుంది. వంచిన తల ఎత్తకుండా అందించి, ఇవతలికి వస్తుంది.

''ఈరోజైనా నన్ను సినిమాకు తీసుకెళ్లడం వుందా?'' సరోజ మురళిని చూస్తూ గోముగా అడిగింది. ''ఊ... అలాగే వెళదాం. లేకపోతే ఈవిడగారి ఆగ్రహానికి బలైపోనూ?'' మురళి నవ్వుతూ భార్యవైపు చూశాడు. పాలు త్రాగుతున్న దీపక్ తండ్రిని చూసి పలకరింపుగా నవ్వుతుంటే, కొడుకు చెయ్యి పట్టుకుని ముద్దులాడాడు మురళి.

''పిల్లలు పాలు త్రాగేటప్పుడు ముద్దులాడకూడదు'' సరోజ భర్తవైపు చూస్తూ చెప్పింది.

''ఓహో! అయితే పిల్లలకి పాలిచ్చే తల్లిని ముద్దుపెట్టుకోవచ్చునుకదూ!'' మురళి వెక్కిరింపుగా చూస్తూ అంటుంటే సరోజ సిగ్గుపడింది.

వెండి కంచాలు తండ్రి అలమరలో దాచేయడానికి అటు వచ్చిన వసంతకి ఆ మాటలన్నీ వినబడ్డాయి. వసంత మనసులో ఏవేవో ఆలోచనలు

చెలరేగాయి. మరెన్నో భావాలు తొందర పెడుతున్నాయి.

ఏమిటే ఆ అన్నం కెలకడం? మళ్లీ మూడు గంటలు కాకుండానే ఆకలని గోలపెడతావు. అన్నం తినేటప్పుడైనా ఆలోచనలు మాని కడుపునిండా తినవచ్చునుకదా! కూతురిని మందలిస్తూ మరికొంత కూర కంచంలో పడేసింది కామేశ్వరమ్మ.

''వద్దమ్మా! వద్దంటే వేసేస్తావు'' అంటూ తల్లిని విసుక్కున్నా వసంతకి ఆ క్షణంలో సారధి గుర్తు వచ్చాడు. అతడి మాటలు, చిలిపి ప్రవర్తన చెళ్లున జ్ఞప్తికి వచ్చాయి. వెంటనే ఆమె పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్నాయి. కామేశ్వరమ్మ వసంతను వింతగా చూసింది.

''అదేమిటే సోద్యం. అన్నం తినడం మాని నీలో నువ్వే నవ్వుకుంటున్నావు. ఏమైనా నీ వరుస నాకేం అర్ధమవడంలేదు'' కామేశ్వరమ్మ మందలింపుగా అంది. వసంతకి ఎంతో బాధనిపించింది.

నా వరుస నీకు ఎప్పుడు అర్ధమైంది కనుక! ఈ ఇంట్లో అందరికీ అయిష్టమైన మనిషిని నేనే! ఈ విషయం నాకు ఎప్పుడో తెలుసును'' వసంత దూకుడుగా అంటూ చెయ్యి కడిగేసుకోబోయింది.

సరోజ గబుక్కున ఆడపడుచు చెయ్యి పట్టుకుంది. ''అదేం పని వసంతా! అన్నం మధ్యలో వదిలి లేవవచ్చునా? అమ్మ పెద్దవారు. ఏదో అంటూ వుంటారు. దానికి అలగకూడదు'' సరోజ అనునయంగా అంది.

వసంత వదిన మాటలకు తల దించుకుని ఏదో నాలుగు ముద్దలు తిన్నాననిపించి లేచిపోయింది. కూతురిని ఏమీ అనలేక కామేశ్వరమ్మ ఊరుకుంది. సరోజే మిగిలిన పని పూర్తిచేసింది.

తన గదిలో మంచంమీద పడుకుని వసంత వెక్కి వెక్కి ఏడ్చింది. ఇంకా తనలో ఇన్ని కన్నీళ్లు ఎక్కడ దాగున్నాయా అని ఆవేదన చెందింది. మూసి వున్న ఆడపడుచు గది తలుపులు తట్టబోయి, ఆ ప్రయత్నాన్ని విరమించుకుంది సరోజ.

వసంత మనసు పరిపరి విధాలుగా బాధపడసాగింది. అవును. తనగురించి, తన మనసుగురించి వాళ్లు ఎందుకు ఆలోచించరు?

పాతికేళ్లు నిండని తన వయసు వాళ్లకి బాధ కలిగించదా? ఏ సరదా తీరకుండా, తను ఏ పాపం

## టీ

''దీంట్లో కిరసనాయిల్ వాసన వస్తోంది. అసలిది టీయేనా?'' కోపగించాడు ఆసామి.

''ఇది టీయే సార్, కాఫీ అయితే స్పిరిట్ వాసన రావాలి!'' అన్నాడు హోటలు సర్వరు.

- సిరిసిల్లా రశీద్ శిక్షక్ (దోస్కల్)



చేసిందని ఈ శిక్ష? వసంత బాధగా అనుకుంది. ఆమె ప్రమేయం లేకుండానే దుఃఖం అశ్రురూపంలో బయటపడసాగింది. వసంత కళ్లు టేబుల్‌పైనున్న భాస్కరం ఫోటోపై వాలాయి.

భాస్కరం ఎంత ఠీవిగా, అందంగా వున్నాడు. అతడి నవ్వు మరీ మనోహరంగా, ఎదుటివారిని ఆకట్టుకునేవిధంగా వుంది. సిగ్గుపడుతూ పక్కన తను ఎంత బావుంది? వసంత ఆలోచనలు గతంవైపు నడిచాయి.

ఏదో ఒకటి చిలిపిగా అంటూ తన వెనకాల తిరిగేవారు. ఎంత త్వరగా ఆ రోజులు గడిచిపోయాయి. వసంత ఆ ఫోటోను అపురూపంగా చేతుల్లోకి తీసుకుంది.

ఇద్దరి కళ్లల్లో ఎన్ని కలలు? భవిష్యత్తుపట్ల ఎన్ని ఊహలు? అరవిరిసిన ఆ పెదవులలో ఎన్ని కొంటె జ్ఞాపకాలు? దానిపై ఏ దుమ్మూ లేకపోయినా వసంత పైటకొంగుతో గట్టిగా తుడిచింది.

బుగ్గపై చుక్క, పెళ్లిదండలు, కాటుక దిద్దిన సోగకళ్లు, విశాలమైన నుదుటిపై కల్యాణ తిలకం... తనేనా... తన రూపమేనా అది? ఎంత కళకళలాడిపోతుంది తను? భాస్కర్ చిలిపిగా ఏదో అంటుంటే తను సిగ్గుపడింది. ఎవరు వింటారో, ఏ ఆటలు పట్టిస్తారో అన్న బిడియం తనకి.

భగవంతుడు తమ ఇద్దరినీ చూడలేకపోయాడు. వసంత బరువుగా తల విదిల్చింది. రెండేళ్ల సంసార జీవితంలో ఎన్ని మధురిమలు? ఎన్నెన్ని వలపుల జ్ఞాపకాలు? వసంత శరీరం గతం గుర్తుకురాగానే వేడి ఆవిరులు చిమ్మసాగింది.

వసంతా! తల్లీ! నాన్నగారు నిద్రలేచే టైమవుతోంది. కాస్త కరివేపాకు అదీ వేసి ఉప్మా బాగా చేసిపెట్టు'' తల్లి తలుపు దగ్గర నిలబడి కొడుతూ పిలిచింది. వసంత పైటకొంగుతో మొహం గట్టిగా తుడుచుకుని బయటకు వచ్చింది.

కూతురును చూసేసరికి కామేశ్వరమ్మలోని తల్లిమనసు బాధపడింది. దాని బ్రతుకులో మిగిలింది ఇంక ఏడుపేగా అనుకుంది. తన కర్మ కాకపోతే కూతురును చిన్నవయసులో ఇలాగ చూడడం ఎంత దురదృష్టం! భర్త వైఖరి చూస్తే ఆ విధం... తాను మాత్రం ఏం చేయగలదు? ఈ కుంపటిని తాము కళ్ల ఎదురుగా వుంచుకుని చూస్తూ బాధపడవలసినదే!

భార్య తెచ్చిచ్చిన ఉప్మాలోని జీడిపప్పు ఏరుకుని తింటూ ''వసంత ఏం చేస్తోంది!'' అని అడిగాడు అగ్నిహోత్రులు.

''పనిమనిషికి అంట్లు పడేస్తోంది'' కామేశ్వరమ్మ ఉదాసీనంగా చెప్పింది.

''చూడు. దాన్నిరోజూ పూజ చేసుకోమను. ఖాళీగా ఉన్నప్పుడు ఏ రామాయణమో, భారతమో చదువుకోమని చెప్పు. ఆ విధంగా చేయడంవలన దాని మనసుకు ప్రశాంతత కలుగుతుంది. మనసు వెర్రిపోకడలు పోదు'' అగ్నిహోత్రులు గంభీరంగా చెప్పాడు. ఆయనకి ఆ సమయంలో తన రెండవ చెల్లెలు గుర్తుకొచ్చింది. వెంటనే ఆయన చెయ్యి మీసాలవైపుకి గర్వంగా నడిచింది.

మహాలక్ష్మి ఎలా బ్రతికింది? చిన్నతనంలో వైధవ్యం వచ్చినా అగ్నిశిఖలాగ నిలబడిపోయిందే! ఆ పూజలు, ఆ మడి, ఆచారం నిజంగా దాన్ని చూస్తేనే పవిత్రభావం కలిగేది. ఏనాడైనా ఇతరుల కంట పడిందా? తన ఇంట్లో తన దగ్గర ఒక తులసిమొక్కలాగా బ్రతికింది.

అగ్నిహోత్రులు భార్యతో కాసేపు చెల్లెలి గొప్పదనం గురించి చెప్పాడు. అప్పుడు ఆయన కళ్లు చెల్లెలిని తలుచుకోవడంవలన మిలమిలలాడాయి. గర్వంతో ఛాతీ ఉప్పొంగింది.

మా చెల్లెలుగార్పికూడా దానికి తెలియచేయ

చెల్లి ఉన్నప్పుడు ఇది ఇంకా చిన్నపిల్లకదా! గుర్తుందో లేదో వసంతకి. మేనత్త త్రోవలోనే నడవాలని వసంతకి చెప్పు'' ఆయన మళ్లీ ఆవిడను హెచ్చరించారు. ఆవిడ మాత్రం ఏమీ మాట్లాడలేదు.

తన వంశం ప్రతీ తరంలో ఎవరో ఒక ఆడపిల్లకి ఈ బాధ తప్పడంలేదు. తన ఇంటి ఆడపిల్లల జీవితం ఇలాగే నడుస్తోంది. ఇది వారి పాలిట శాపమేమో! ఆయన సాలోచనగా వుండిపోయాడు.

సాయంత్రమవడంతో వసంత సన్నజాజి మొగ్గలు తెంపడం మొదలుపెట్టింది. ఆ అమ్మాయికి ఎంతో ఇష్టమైన దినచర్య ఇది. అన్నగారు వచ్చిన జాడవడంతో తొందరగా మరువం కోసి మాలను కట్టడం మొదలెట్టింది. మాల పూర్తయ్యాక పైకి ఎత్తి చూసింది. బొద్దుగా, ముద్దుగానున్న ఆ మాలను వదలాలన్పించలేదు.

మరువం, సన్నజాజి పోటీపడి సువాసనలు వెదజల్లుతున్నాయి. అటూ ఇటూ ఒకసారి చూసి దండను చేతుల్లోకి తీసుకుని గట్టిగా ఆఘ్రాణించింది. ఇంక తప్పదన్నట్లు దాన్ని రెండు ముక్కలు చేసి తల్లికి, వదినగారికి అందించింది.

సరోజ నవ్వుతూ దండ అందుకుని తలలో తురుముకుంది. వెనక్కి తిరగబోయిన వసంత వదినగారు పిలవడంతో ఆగింది.

''మీ అన్నయ్య, నేను సినిమాకి వెళ్తున్నాము. బాబిగాడు హాలులో అల్లరిపెడతాడేమో! కాస్త నువ్వ వుంచుకుని చూస్తవా?'' బతిమాలుతున్నట్లు అడిగింది. అలంకరణ అంతా ముగించినట్లుంది. ఒక్క చీర మార్చుకవడమే ఉన్నట్లు కనిపిస్తోంది. అద్దంలో మరోసారి తృప్తిగా చూసుకుంది సరోజ.

వసంత మొహం ఒక్కసారిగా కళావిహీనమైపోయింది. వెంటనే తేరుకుని ''అలాగే వదినా! మీరు వెళ్లేప్పుడు ఇచ్చెయ్యి'' అంటూ వచ్చేసింది. మొదట్లో తననికూడా రమ్మంటుందేమో అని అనుకుంది. తన పిచ్చిగానీ తన గురించి వాళ్లకి అలాగ అన్పిస్తే ఇంకేం కావాలి?

తను వెళితే వాళ్ల సరదాకి అడ్డుకాదూ? వసంతకి ఎంతో చిరాకుగా అన్పించింది. కానీ ఏం చేయడం? బాబిగాడిని వసంతకిచ్చి, భర్త వెనకాల స్కూటరెక్కి వెళ్లిపోయింది సరోజ. లేత నీలంరంగు ఎంబ్రాయిడరీ చీర, జాకెట్టులలో సరోజ ఎంతో బాగుంది. తలలోని సన్నజాజుల దండ అటు ఇటు అందంగా కదులుతోంది. వదినగారినుండి చూపులు

## శరత్ రాజకీయం



రాజకీయాలలోకి వస్తాడు, వస్తున్నాడు, వచ్చాడు అన్న రూమర్స్ వచ్చినవి తమిళసూపర్‌స్టార్ రజనీకాంత్ విషయంలో. ఓ వైపు తాను రాజకీయాల్లోకి రావడంలేదంటూనే ఇటీవల తన రాజకీయ ప్రవేశంకు దారితీసిన తీరుతెన్నులు వివరిస్తూ ఏడు పాటల క్యాసెట్స్‌ను తయారుచేశాడు. అయితే ఇటీవల తెలుగులో విలన్‌గా, తమిళంలో హీరోగా రాణిస్తున్న శరత్‌కుమార్ తమిళనాడు ముఖ్యమంత్రి జయలలితపై తిరుగుబాటు బావుటా ఎగురవేశాడు. అంతేగాక ''తాను ఎవ్వరినో చూసి ఈ పనిచేయడంలేదు. తమిళులకు జరుగుతున్న అన్యాయం చూసి సహించలేక ఈ విధంగా ప్రకటిస్తున్నాను'' అంటున్నాడు శరత్. రజనీకాంత్ గూటిలోకి త్వరలోనే చేరబోతున్నాడు శరత్.

- సుబ్బారావు

మరల్చుకుని, బాబిగాడిని అనునయించసాగింది వసంత.

వసంతను చూసి పద్మ పలకరింపుగా నవ్వింది. భర్త రాకకోసం కాబోలు ఎదురుచూస్తోంది. ''మీవాళ్లు సినిమాకు వెళుతున్నారా?'' తెలిసిన విషయమే అయినా సంభాషణ సాగించడానికి అడిగింది.

వసంత మనసు ఇంకా కలతగానే వుంది. అందుకే మౌనంగా తల ఊపింది.

మీరుకూడా వెళ్లలేకపోయారా? ఎప్పుడూ ఇంట్లో వుంటే విసుగ్గా అనిపిస్తుంది.కదా! పద్మ నెమ్మదిగా అంది.

''అమ్మకి ఎవరో ఒకరు వెనక సాయం వుండాలి'' వసంతకి తన సమాధానం తనకే పేలవంగా ఉన్నట్లనిపించింది. పద్మ కాసేపు ఏవో కబుర్లు చెప్పింది.

దూరంగా వస్తున్న సారథిని చూడడంతో పద్మ మొహం చాటంతయింది. వసంతకి కళ్లతోనే చెప్పి వీడ్కోలు పుచ్చుకుంది. వసంతకి నవ్వు వచ్చింది. వాళ్ల దినచర్య తనకి ఎంత పరిచితమో చెపితే... అమ్మో... ఇంకేమైనా వుందా?

బాబిగాడికి పాలుపట్టి పడుకోబెట్టింది. వాడంటే ఆమెకి ఎంతో ఇష్టం. ఉంగరాల జుట్టుతో, తెల్లగా, బొద్దుగా వుండే వాడని వదలాలనిపించదు. వాడిని ముద్దులాడుతున్నప్పుడు ఆమె తనని తాను మరచిపోతుంది. అత్త చేతిలో వాడు హాయిగా ఆడుకుంటాడు.

ఆ భగవంతుడు దాని కడుపున ఒక నలుసునైనా పడేశాడుకాదు. రెండేళ్ల దాని కాపురం మూడునాళ్ల ముచ్చటైంది కదా''. కూతురి చేతిలోనున్న మనవడిని చూస్తూ కామేశ్వరమ్మ మనసులో అనుకుంది.

వసంతకి సగం రాత్రివేళ మెలకువ వచ్చేసింది. ఎంతసేపు గింజుకున్నా తర్వాత నిద్రపట్టలేదు. అటూ ఇటూ దొర్ల సాగింది. బాబిగాడి ఏడుపు, సరోజ బుజ్జగింపు వినబడసాగింది. కొంచెం సేపు గడిచేసరికి వాడు నిద్రపోయాడు కాబోలు, చిన్నగా గుసగుసలు వినిపించసాగాయి.

వసంత రెండు చెవులూ గట్టిగా మూసుకుంది. భగవంతుడా నాకు ఏమీ వినిపించనీయకు'' వసంతలక్ష్మి మనసులోని ప్రార్థన దేవుడికి వినిపించలేదు కాబోలు. భర్త, భర్త స్పర్శ, ఆ రోజులు తలచుకుని వసంత మనసులో ఆక్రోశించసాగింది.

''వసంతా నువ్వు తెలివైనదానివి. మనకి పిల్లలకి ఏం తొందర? నీచేత బి.ఏ ఎంట్రన్స్ కట్టిస్తాను. నేను అనుకున్నట్లు చదివిస్తాను. అలాగేనా?'' భర్త మాటలు చెవులలో గింగురుమంటున్నాయి. తనకేం తెలుసును? తన సంసారం ఆయువు అతి స్వల్పమనుకుంటే కాలాన్ని అలా గడుపుతుందా?

బారెడు ప్రొద్దెక్కాక లేచిన కూతురిని చూసి అగ్నిహోత్రులు కళ్లెర్రజేశాడు. ఇంటి ఆడపిల్ల అంత ప్రొద్దెక్కి లేవడమా? రానురాను కొంప అనాచారమైపోతోంది. రాత్రిళ్లు వెధవ టీవీ చూడడం, ఉదయం లేవకపోవడం బాగుపడేవాళ్ల లక్షణమా? ఆయన ఇంకా ఏవో అంటూనే వున్నాడు. వసంత రేగిన తల సవరించుకుని పెరట్లోకి వెళ్లిపోయింది. తను లేచిన అరగంటకి నిద్రలేచిన వదినగారిని తండ్రి ఏమీ అనకపోవడం చూస్తే వసంతకి ఒళ్లు మండిపోయింది.

''మెలకువ రాలేదు అత్తయ్యగారూ! రాత్రి బాబిగాడు మూడుసార్లు లేచి ఏడుపు'' అని అత్తగారితో చెప్పి - ''మీరైనా లేపవచ్చునుగదా'' అంటూ భర్తవైపు నిష్ఠూరంగా చూసింది సరోజ. మురళి అక్కడ కూర్చుని పేపరు చదువుతున్నాడు.

''ఇప్పుడేమైందమ్మాయ్. చంటిబిడ్డ ఉన్నాక లేవడాలూ తప్పవు. వాడి ఏడుపూ తప్పదు. మేము

మాత్రం బిడ్డలను కనలేదా?'' కామేశ్వరమ్మ జీలకర్ర, అల్లం కలిపి దంచిన కూర, కారాన్ని తీసుకెళుతూ అంది. సరోజ అమ్మయ్య అని ఊరుకుంది.

చూశావా! మా అమ్మ మంచితనం అన్నట్లు మురళి కళ్లెగరేశాడు. ''మీ వలనే ఈ ఆలస్యం. రాత్రి నన్ను పడుకోనిస్తేగదా'' అంటున్న సరోజ పాలచెంబుతో వచ్చిన వసంతను చూసి సిగ్గుపడిపోయింది.

ఆ మాటలు వసంత చెవిలో పడనే పడ్డాయి. అయినాసరే తను ఒక బండరాయినన్నట్లు వుండిపోయింది.

''వసూ! నీకు ఖాళీయేకదా! కాస్త నా ఫాంటు, షర్టు ఇస్త్రీ చేసిపెట్టు'' మురళి చెల్లెలికి పురమాయించాడు.

''అమ్మాయి. కాస్త ఈ నూరాలుపచ్చడి రుబ్బిఇస్తావా?'' తల్లి ప్రాధేయపడుతున్నట్లు అడిగింది. పూజకి పూలు కోసితెమ్మని తండ్రి ఆర్డరు. అందరికీ ఆ పిల్ల సేవకురాలే అవుతుంది. జీవచ్ఛవంలాగా బ్రతకలవలసిందే! ఆ పిల్లను తమ అవసరాలకోసం ఉపయోగించుకోవడం తప్ప ఆ పిల్ల పడే బాధ ఎవరికీ అర్థమవదు.


''వాట్ ఎ స్టన్నింగ్ బ్యూటీ! మొదటిసారిగా వసంతను చూస్తూ అరిచాడు శరత్. శరత్ మాటలకి త్రుళ్లిపడ్డ సారధి తలఎత్తి చూస్తే అక్కడ వసంత కన్పించింది. వసంత అందం ఎలాంటిదో సారధికి తెలుసును.క ఆనీ స్నేహితుడి హితం కోరి ఇంట్లోకి తీసుకెళ్లిపోయాడు.

సాయంత్రం బ్యాంక్‌నుండి వచ్చాక స్నేహితుడిని వదలలేదు శరత్. ''ఒరేయ్ ఆ అమ్మాయి చాలా బాగుందికదూ! ఏ మేనకో, తిలోత్తమో పొరపాటున భూమిమీదికి వచ్చినట్లుంది. వివరాలు వినడానికి నా 'మనస్సు ఉవ్విళ్లూరుతుంటే నువ్వు ఇలా వుండడం అన్యాయంరా!'' శరత్ నిష్ఠూరంగా అన్నాడు.

అతడి కళ్లకి అటూ ఇటూ పనులు చేస్తూ చురుకుగా కదులుతున్న వసంతే కన్పిస్తోంది.

''వివరాలు అందిస్తే నేను అన్యాయమైపోతానురా! అంటున్న సారధిని వింతగా చూశాడు శరత్.

''అదేమిటిగురూ! నీ కళ్లకి నేను రోడ్‌సైడ్ రోమియోలాగా కన్పిస్తున్నానా?'' శరత్ కినుకగా అడిగాడు.



''ఆ అమ్మాయి వివరాలు విని నా అర్ధాంగలక్ష్మిని చేసుకోవాలని అడుగుతున్నాను'' అంటూ విషయం వివరించాడు. సారథి ఇంక అసలు విషయం చెప్పక తప్పలేదు.

అంతా విన్న శరత్ ఖిన్నుడయ్యాడు. అంత చిన్నవయస్సులో ఆ అమ్మాయికి వైధవ్యమా? అతడి మనసు బాధతో చుట్టుకుని పోయింది.

పట్టుపట్టి తను విడిగా వుండడానికి సారథి దంపతులను ఒప్పించాడు శరత్. వాళ్లిద్దరి మధ్య అతడికి ఊపిరాడడంలేదు. ఎంత దగ్గర స్నేహితుడైతే మాత్రం ఆ దంపతుల మధ్య ఎలా వుంటాను? అని అనుకున్నాడు శరత్. డబ్బుకి లోటులేదు. సారథి ప్రక్కనున్నవాటా అద్దెకి తీసుకున్నాడు. తల్లిదండ్రుల గొడవ వలన ఎలాగో ట్రాన్స్‌ఫర్‌కి అప్లికేషన్ పెట్టేశాడు.

స్నానం చేసి, బాత్‌రూంలోనుండి బయటకు వస్తున్న శరత్ మేడమీదనుండి కన్పిస్తున్న వసంతను చూస్తూ అలాగే నిలబడిపోయాడు.

వసంతలక్ష్మికి కన్పించకుండా, ఆమెను పరిశీలనగా చూడసాగాడు. వసంత చూపులు ఎక్కడో చిక్కుపడినట్లు కన్పించడంతో అతడుకూడా అటువైపు చూశాడు.

సారథి, పద్మ అతడి కంటపడ్డారు. ఆ దంపతుల అనురాగం అతడికి చూడముచ్చటగా అన్పించింది. ఆవకాయ ముద్దకి వెన్నపూస జతచేసి తినమని బలవంతం చేస్తున్నాడు సారథి. పద్మ తల పక్కకి తిప్పబోవడంతో, ఆమె చెయ్యిపట్టి లాగి, మూతికి వెన్నపూస రాసేశాడు. పద్మ కోపంగా చూసినా అతడికి లెక్కలేదు. పద్మ నాలుకతో వెన్నను లోపలకి తీసుకుంటుంటే వెక్కిరింతగా చూస్తున్నాడు సారథి.

శరత్‌కూ తమ విషయం మర్చిపోయి ఆ దృశ్యం చూసి నవ్వుకున్నాడు. చంటివాడి ఏడుపు వినిపించేసరికి వసంత తెప్పరిల్లింది. శరత్‌కూడా నవ్వుతూ వసంతవైపు తిరిగాడు.

క్షణకాలం ఇద్దరి చూపులూ కలుసుకున్నాయి. టర్కీ టవలు భుజాలచుట్టూ కప్పుకున్నాడు. అనాచ్ఛాదితంగా వున్న అతని వక్షస్థలంపై వసంత చూపులు చిక్కడిపోయాయి. గుబురుగా వున్న నల్లటి వెంట్రుకలమీద నిలిచిన నీటిబిందువులు మెరుస్తున్నాయి. అతడి పచ్చటి శరీరంపై పడి సూర్య కిరణాలు కాంతిని వెదజల్లుతున్నాయి.

వసంత ఒక్కసారి ఈ లోకంలోకి వచ్చిపడింది. శరత్ ఆమె దృష్టిలో తరచుగా పడుతూనే వున్నాడు. శరత్‌కి ఆమె మొహం సమ్మోహనంగా కన్పించింది. అతడు రెప్ప వాల్చకుండా ఆమెను చూస్తూ నిలబడ్డాడు. వసంత తలదించుకుని వెళ్లిపోయింది.

పద్మవలన వసంతకి శరత్ వివరాలు తెలుసును. అతడి చిరునవ్వు తనను వెంబడిస్తున్నట్లు అన్పించడంతో వసంత బెదిరిపోసాగింది. అతడిని తప్పించుకుని తిరగసాగింది.

తను ఒక వితంతువు. అయినా సరే మనసు ఈ విషయాన్ని గుర్తుంచుకోదేం? ఒంటరితనంనుండి పారిపోవాలనుకుంటుందేమిటి? తండ్రికి ఈ విషయం తెలిస్తే.. అమ్మో ఇంకేమైనా వుందా? వసంత ఒళ్లు భయంతో జలదరించింది.

ఏది ఏమైనా తను ఈ సాదా బ్రతుక్కి అలవాటుపడాలి. వసంత ఎంత గట్టిగా మనసులో అనుకున్నా లాభం లేకపోతోంది. కాలం నత్తనడకన నడుస్తున్నట్లే అన్పిస్తోంది. ఈ నిరాసక్తమయ జీవితం గడపాలంటే విరక్తి వస్తోంది.

వసంత రోజురోజుకీ చిక్కిపోతోంది. తల్లి, వదిన గమనించినా ఏమీ చేయలేకపోతున్నారు. ఇంటి పనులు చేస్తూనే వుంది. అవన్నీ ఒక యంత్రంలా చేసుకుని పోతోంది.

ఆమె మనసులోని సంఘర్షణ

తట్టుకోలేకపోతోంది. సన్నజాజులు కోయడం, మాల కట్టడంకూడా వసంత పనే. వాటిని చూస్తుంటే ఆమెలో కోరికలు తలెత్తుతున్నాయి.

ఎప్పటిలాగా ఆ రోజు మాలను రెండుముక్కలుగా త్రుంచలేకపోయింది. వసంత వదిన, తల్లి పేరంటానికి వెళుతుంటే కనకాంబరం, మరువం కలిసిన మాల వారికిచ్చింది. తర్వాత నెమ్మదిగా జాజులు కోసి మాలకట్టింది. ఆ పూలను చూస్తుంటే ఒక్కసారి వాటిని తలలో ధరించాలన్న కోరిక పెరిగిపోసాగింది.

వసంతకి ఒక్కసారి ఎక్కడలేని ధైర్యం వచ్చేసింది. మొహం కడుక్కుని వచ్చి, గది తలుపులు వేసేసింది. అద్దంలో తన మొహం చూసుకుంటుంటే ఆమెకి ఎక్కడలేని ఏడుపు వచ్చేసింది.

కాసేపటికి అందులోనుండి తేరుకుని, తువ్వాలుతో శుభ్రంగా తుడుచుకుని, పౌడరు చక్కగా రాసుకుంది. కాటుక భరిణ తీసి తన విశాలమైన కళ్లకు దిద్దుకుంది. ప్రక్కనే వున్న తిలకాన్ని అందుకుంటుంటే ఆమె చేతివేళ్లు కంపించసాగాయి.

అయిదునిమిషాలు మనసు తర్జనభర్జన పడింది. చివరికి కోరికే గెలిచింది. కనుబొమ్మల మధ్య గుండ్రంగా అమరిన అందమైన బొట్టు నీ అందానికి నేనే కారణం సుమా అంటూ గర్వంగా చూసింది.

జడలో అమరిన సన్నజాజులమాల వాసనలు గదంతా వ్యాపించాయి. పొడవైన జడను ముందుకు వేసుకుని అద్దంలో చూసుకున్న వసంత కళ్లల్లో ఎంతో తృప్తి. దూరమైన వాటిని పొందగలిగిన సంతోషం ఆమెలో అణువణువునా కన్పిస్తోంది.

బీరువా దగ్గరకు నడిచి నచ్చిన చీరను తీసుకుని కట్టుకుంది. అప్పటికికానీ వసంతకి తను పూర్వపు వసంతనే అన్న భావన కలగలేదు. వదినగారి గదిలో వున్న డ్రెస్సింగ్ టేబుల్ అద్దంలో తన ప్రతిబింబాన్ని చూసుకోవాలన్పించి తలుపులు తీసి బయటకు నడవబోయింది.

ఎదురుగా వున్న వ్యక్తిని చూసేసరికి వసంతలో కంగారు, భయం బయలుదేరాయి. నెమ్మదిగా వెనక్కి తిరగాలనుకున్న ఆమెను శరత్ ఆపాడు. అతని కళ్లు ఆశ్చర్యంతో, ఆనందంతో ఆమెను ఆపాదమస్తకం పరికిస్తున్నాయి.

వసంత సిగ్గుతో తల వంచుకుంది. ''మీరు...

# రూపం

''నా యెదను చీల్చిన లోపల నీ రూపమే వుంటుంది రోజా'' అన్నాడు రాజా.

''నిజంగానా?'' అడిగింది.

''నీ మీదొట్టు!'' చెప్పాడు.

''అయితే చూపించు'' అన్నది.

''హ!!''

- డి. క్రిస్టఫర్‌బాబు (మణుగూరు)



మీరు... ఎప్పుడూ ఇలాగే వుండాలని ఎందుకనుకోరు? మిమ్మల్ని ఇలాగ చూడాలని నేను ఎంత కొట్టుకుపోతున్నానో మీకు తెలుసా?

మీకు రెండుసార్లు ఉత్తరాలు వ్రాశాను. అయినా సమాధానం లేదు. నేను మిమ్మల్ని ఎంతో ఇష్టపడుతున్నాను. మనస్ఫూర్తిగా మిమ్మల్ని వివాహం చేసుకోవాలని వుందని వ్రాశానుకదా!

మీ ఇంట్లో ఎవరూ లేరని తెలిసే ఇలాగ వచ్చాను. దయచేసి సంకోచాలు వదిలిపెట్టి, నాతో జీవితం పంచుకోండి. మన జీవితాలకొక గమ్యం ఏర్పరచుకుందాం. ఏమంటారు? నాతోపాటు ముందడుగు వేస్తారుకదూ!'' శరత్ మాటలు వసంతలో మరికొంత కంగారుని, భయాన్ని కలిగించాయి.

మీరు దయచేసి వెంటనే వెళ్ళిపోండి. మా నాన్నగారుకానీ మా అన్నయ్యకానీ వచ్చారా విషయం చాలా దూరం వెళుతుంది. ప్లీజ్ నా భయాన్ని అర్థం చేసుకుని వెళ్ళిపోండి'' వసంత చేతులు జోడించి భయంగా అంది. ఆమె ఒళ్లంతా భయంతో వణికిపోతోంది.

వాళ్లు వస్తే మన పని సులభం చేసినవారవుతారు. రానీండి. ఎప్పటికైనా మీతో స్వయంగా ఈ విషయం మాట్లాడాలని ఎదురుచూస్తున్నాను'' శరత్ తాను వెళ్ళిపోవడం ఇష్టంలేనివాడిలాగా నిలబడ్డాడు.

''వచ్చిన అతిథిని కూర్చోమనక తరిమివేస్తాననడం సబబా? నా ఉత్తరాలలోనైనా నా మనసు తెలియలేదా!'' శరత్ ప్రశ్నకలి సమాధానం చెప్పలేనిదానిలాగా చూసింది వసంత.

మీరు త్వరగా వెళ్ళిపోండి. మాటలకి, హాస్యాలకి ఇది సమయంకాదు. నన్ను బాధ పెట్టకండి'' వసంత కళ్లల్లోకి చూసిన శరత్ ఏమనుకున్నాడో కానీ ఆమెను సాలోచనగా చూస్తూ అన్నాడు.

నేను చెప్పిన విషయం ఆలోచిస్తానంటే వెళ్లడానికి నాకేం అభ్యంతరం లేదు. త్వరగా మీ నిర్ణయం తెలియజేస్తారుకదూ! శరత్ మాటలకు అలాగేనన్నట్లు తల ఊపింది.

ఆమెకి శరత్ అంత సాహసం చేస్తాడని తెలియదు. ఎవరికంటా తన అలంకరణను పడనీయకుండా వుండాలనుకున్న వసంత నిర్ణయం అతడివలన భగ్నమైపోయింది. ఇందాకటి కోరిక స్థానంలో కంగారు వసంతలో చోటు చేసుకుంది. శరత్ వెళ్లిపోయేవరకు ఓపిక పట్టి నిల్చుంది.

తలలో పూవులు తీసివేయబోతున్నదల్లా సర్పద్రష్టలాగా అలాగే నిలబడిపోయింది. అగ్నిహోత్రులుకి తన కళ్లు తనని మోసం చేస్తున్నట్లు అనిపించింది. తన పరువు ప్రతిష్ఠలు, ఆచార వ్యవహారాలు, అన్నీ వసంతరూపంలో కుప్పకూలిపోయినట్లు అన్పించసాగాయి. ఆయన పరశురాముడే అయ్యాడు.

పేరంటం ముగిశాక ఇల్లుచేరిన కామేశ్వరమ్మకు ఏం జరిగిందో అర్థమవలేదు. ఆవిడ ఎన్నిసార్లు పిలిచినా వసంత తన గది తలుపులు తీయలేదు. భర్త రౌద్రరూపం ఆవిడను భయపెట్టసాగింది.

తన గదిలో పడుకున్న వసంతకి కాలమే గిర్రున తిరిగినట్లు అనిపించసాగింది. ఆమె మనసు నిశ్చేష్టితమైపోయింది తండ్రి రెండు చేతులపై పెట్టిన వాతలు రంపపు కోతను కోస్తున్నాయి.

''ముండమోపికి ఇంత సాహసమా? ఇంటి సాంప్రదాయాన్ని మంటగలుపుదామని బయలుదేరావా? నీలాంటి బరితెగించిన కూతురిని అసలు బ్రతకనీయకూడదు. ఛీ... ఈ వెధవ బ్రతుకు బ్రతికేకన్నా వెళ్లి ఎందులోనైనా పడి ఛస్తే సరి.

తండ్రి ఒక్కొక్క మాటా ఒక్కొక్క శూలంలాగా గ్రుచ్చుకుని ఆమె మనసుని తూట్లు పొడుస్తోంది. వసంత మనసు రోషంతో భగ్గుమంది.

వసంతకి ఒళ్లు మండిపోయింది.

''మెలకువ రాలేదు అత్తయ్యగారూ! రాత్రి బాబిగాడు మూడుసార్లు లేచి ఏడుపు'' అని అత్తగారితో చెప్పి - ''మీరైనా లేపవచ్చునుగదా'' అంటూ భర్తవైపు నిష్ఠూరంగా చూసింది సరోజ. మురళి అక్కడ కూర్చుని పేపరు చదువుతున్నాడు.

''ఇప్పుడేమైందమ్మాయ్. చంటిబిడ్డ ఉన్నాక లేవడాలూ తప్పవు. వాడి ఏడుపూ తప్పదు. మేము మాత్రం బిడ్డలను కనలేదా?'' కామేశ్వరమ్మ జీలకర్ర, అల్లం కలిపి దంచిన కూర, కారాన్ని తీసుకెళుతూ అంది. సరోజ అమ్మయ్య అని ఊరుకుంది.

చూశావా! మా అమ్మ మంచితనం అన్నట్లు మురళి కళ్లెగరేశాడు. ''మీ వలననే ఈ ఆలస్యం. రాత్రి నన్ను పడుకోనిస్తేగదా'' అంటున్న సరోజ పాలచెంబుతో వచ్చిన వసంతను చూసి సిగ్గుపడిపోయింది.

ఆ మాటలు వసంత చెవిలో పడనే పడ్డాయి. అయినాసరే తను ఒక బండరాయినన్నట్లు వుండిపోయింది.

''వసూ! నీకు ఖాళీయేకదా! కాస్త నా ఫాంటు, షర్టు ఇస్త్రీ చేసిపెట్టు'' మురళి చెల్లెలికి పురమాయించాడు.

''అమ్మాయి. కాస్త ఈ నూలుపచ్చడి రుబ్బిఇస్తావా?'' తల్లి ప్రాధేయపడుతున్నట్లు అడిగింది. పూజకి పూలు కోసితెమ్మని తండ్రి ఆర్డరు. అందరికీ ఆ పిల్ల సేవకురాలే అవుతుంది. జీవచ్ఛవంలాగా బ్రతకలవలసిందే! ఆ పిల్లను తమ అవసరాలకోసం ఉపయోగించుకోవడం తప్ప ఆ పిల్ల పడే బాధ ఎవరికీ అర్థమవదు.

''వాట్ ఎ స్టన్నింగ్ బ్యూటీ! మొదటిసారిగా వసంతను చూస్తూ అరిచాడు శరత్. శరత్ మాటలకి త్రుళ్లిపడ్డ సారధి తలఎత్తి చూస్తే అక్కడ వసంత కన్పించింది. వసంత అందం ఎలాంటిదో సారధికి తెలుసును. క ఆనీ స్నేహితుడి హితం కోరి ఇంట్లోకి తీసుకెళ్లిపోయాడు.

సాయంత్రం బ్యాంక్‌నుండి వచ్చాక స్నేహితుడిని వదలలేదు శరత్. ''ఒరేయ్ ఆ అమ్మాయి చాలా బాగుందికదూ! ఏ మేనకో, తిలోత్తమో పొరపాటున భూమిమీదికి వచ్చినట్లుంది. వివరాలు వినడానికి నా మనస్సు ఉవ్విళ్లూరుతుంటే నువ్వు ఇలా వుండడం అన్యాయంరా!'' శరత్ నిష్ఠూరంగా అన్నాడు.

అతడి కళ్లకి అటూ ఇటూ పనులు చేస్తూ చురుకుగా కదులుతున్న వసంతే కన్పిస్తోంది. ''వివరాలు అందిస్తే నేను అన్యాయమైపోతానురా! అంటున్న సారధిని వింతగా చూశాడు శరత్.

''అదేమిటిగురూ! నీ కళ్లకి నేను రోడ్‌సైడ్ రోమియోలాగా కన్పిస్తున్నానా?'' శరత్ కినుకగా అడిగాడు.

''ఆ అమ్మాయి వివరాలు విని నా అర్థాంగలక్ష్మిని చేసుకోవాలని అడుగుతున్నాను'' అంటూ విషయం వివరించాడు. సారధి ఇంక అసలు విషయం చెప్పక తప్పలేదు.

అంతా విన్న శరత్ ఖిన్నుడయ్యాడు. అంత చిన్నవయస్సులో ఆ అమ్మాయికి వైధవ్యమా? అతడి మనసు బాధతో చుట్టుకుని పోయింది.

పట్టుపట్టి తను విడిగా వుండడానికి సారధి దంపతులను ఒప్పించాడు శరత్. వాళ్లిద్దరి మధ్య అతడికి ఊపిరాడడంలేదు. ఎంత దగ్గర స్నేహితుడైతే మాత్రం ఆ దంపతుల మధ్య ఎలా వుంటాను? అని అనుకున్నాడు శరత్. డబ్బుకి లోటులేదు. సారధి ప్రక్కనున్నవాటా అద్దెకి తీసుకున్నాడు. తల్లిదండ్రుల గొడవ వలన ఎలాగో ట్రాన్స్‌ఫర్‌కి అప్లికేషన్ పెట్టేశాడు.

స్నానం చేసి, బాత్‌రూంలోనుండి బయటకు

వస్తున్న శరత్ మేడమీదనుండి కన్పిస్తున్న వసంతను చూస్తూ అలాగే నిలబడిపోయాడు.

వసంతలక్ష్మికి కన్పించకుండా, ఆమెను పరిశీలనగా చూడసాగాడు. వసంత చూపులు ఎక్కడో చిక్కుపడినట్లు కన్పించడంతో అతడుకూడా అటువైపు చూశాడు.

సారధి, పద్మ అతడి కంటపడ్డారు. ఆ దంపతుల అనురాగం అతడికి చూడముచ్చటగా అన్పించింది. ఆవకాయ ముద్దకి వెన్నపూస జతచేసి తినమని బలవంతం చేస్తున్నాడు సారధి. పద్మ తల పక్కకి తిప్పబోవడంతో, ఆమె చెయ్యిపట్టి లాగి, మూతికి వెన్నపూస రాసేశాడు. పద్మ కోపంగా చూసినా అతడికి లెక్కలేదు. పద్మ నాలుకతో వెన్నను లోపలకి తీసుకుంటుంటే వెక్కిరింతగా చూస్తున్నాడు సారధి.

శరత్‌కూ తమ విషయం మర్చిపోయి ఆ దృశ్యం చూసి నవ్వుకున్నాడు. చంటివాడి ఏడుపు వినిపించేసరికి వసంత తెప్పరిల్లింది. శరత్‌కూడా నవ్వుతూ వసంతవైపు తిరిగాడు.


క్షణకాలం ఇద్దరి చూపులూ కలుసుకున్నాయి. టర్కీ టవలు భుజాలచుట్టూ కప్పుకున్నాడు. అనాచ్ఛాదితంగా వున్న అతని వక్షస్థలంపై వసంత చూపులు చిక్కడిపోయాయి. గుబురుగా వున్న నల్లటి వెంట్రుకలమీద నిలిచిన నీటిబిందువులు మెరుస్తున్నాయి. అతడి పచ్చటి శరీరంపై పడి సూర్య కిరణాలు కాంతిని వెదజల్లుతున్నాయి.

వసంత ఒక్కసారి ఈ లోకంలోకి వచ్చిపడింది. శరత్ ఆమె దృష్టిలో తరచుగా పడుతూనే వున్నాడు. శరత్‌కి ఆమె మొహం సమ్మోహనంగా కన్పించింది. అతడు రెప్ప వాల్చకుండా ఆమెను చూస్తూ నిలబడ్డాడు. వసంత తలదించుకుని వెళ్ళిపోయింది.

పద్మవలన వసంతకి శరత్ వివరాలు తెలుసును. అతడి చిరునవ్వు తనను వెంబడిస్తున్నట్లు అన్పించడంతో వసంత బెదిరిపోసాగింది. అతడిని తప్పించుకుని తిరగసాగింది.

తను ఒక వితంతువు. అయినా సరే మనసు ఈ విషయాన్ని గుర్తుంచుకోదేం? ఒంటరితనంనుండి పారిపోవాలనుకుంటుందేమిటి? తండ్రికి ఈ విషయం తెలిస్తే.. అమ్మో ఇంకేమైనా వుందా? వసంత ఒళ్లు భయంతో జలధరించింది.

ఏది ఏమైనా తను ఈ సాదా బ్రతుక్కి అలవాటుపడాలి. వసంత ఎంత గట్టిగా మనసులో



అనుకున్నా లాభం లేకపోతోంది. కాలం నత్తనడకన నడుస్తున్నట్లే అన్పిస్తోంది. ఈ నిరాసక్తమయ జీవితం గడపాలంటేనే విరక్తి వస్తోంది.

వసంత రోజురోజుకీ చిక్కిపోతోంది. తల్లి, వదిన గమనించినా ఏమీ చేయలేకపోతున్నారు. ఇంటి పనులు చేస్తూనే వుంది. అవన్నీ ఒక యంత్రంలాగా చేసుకుని పోతోంది.

ఆమె మనసులోని సంఘర్షణకు తట్టుకోలేకపోతోంది. సన్నజాజులు కోయడం, మాల కట్టడంకూడా వసంత పనే. వాటిని చూస్తుంటే ఆమెలో కోరికలు తలెత్తుతున్నాయి.

ఎప్పటిలాగా ఆ రోజు మాలను రెండుముక్కలుగా త్రుంచలేకపోయింది. వసంత వదిన, తల్లి పేరంటానికి వెళుతుంటే కనకాంబరం, మరువం కలిసిన మాల వారికిచ్చింది. తర్వాత నెమ్మదిగా జాజులు కోసి మాలకట్టింది. ఆ పూలను చూస్తుంటే ఒక్కోసారి వాటిని తలలో ధరించాలన్న కోరిక పెరిగిపోసాగింది.

వసంతకి ఒక్కసారి ఎక్కడలేని ధైర్యం వచ్చేసింది. మొహం కడుక్కొని వచ్చి, గది తలుపులు వేసేసింది. అద్దంలో తన మొహం చూసుకుంటుంటే ఆమెకి ఎక్కడలేని ఏడుపు వచ్చేసింది.

కాసేపటికి అందులోనుండి తేరుకుని, తువ్వాలుతో శుభ్రంగా తుడుచుకుని, పౌడరు చక్కగా రాసుకుంది. కాటుక భరిణ తీసి తన విశాలమైన కళ్లకు దిద్దుకుంది. ప్రక్కనే వున్న తిలకాన్ని అందుకుంటుంటే ఆమె చేతివేళ్లు కంపించసాగాయి.

అయిదునిమిషాలు మనసు తర్జనభర్జన పడింది. చివరికి కోరికే గెలిచింది. కనుబొమ్మల మధ్య గుండ్రంగా అమరిన అందమైన బొట్టు నీ అందానికి నేనే కారణం సుమా అంటూ గర్వంగా చూసింది.

జడలో అమరిన సన్నజాజులమాల వాసనలు గదంతా వ్యాపించాయి. పొడవైన జడను ముందుకు వేసుకుని అద్దంలో చూసుకున్న వసంత కళ్లల్లో ఎంతో తృప్తి. దూరమైన వాటిని పొందగలిగిన సంతోషం ఆమెలో అణువణువునా కన్పిస్తోంది.

బీరువా దగ్గరకు నడిచి నచ్చిన చీరను తీసుకుని కట్టుకుంది. అప్పటికికానీ వసంతకి తను పూర్వపు వసంతనే అన్న భావన కలగలేదు. వదినగారి గదిలో వున్న డ్రెస్సింగ్ టేబుల్ అద్దంలో తన ప్రతిబింబాన్ని చూసుకోవాలన్పించి తలుపులు తీసి బయటకు నడవబోయింది.

ఎదురుగా వున్న వ్యక్తిని చూసేసరికి వసంతలో కంగారు, భయం బయలుదేరాయి. నెమ్మదిగా వెనక్కి తిరగాలనుకున్న ఆమెను శరత్ ఆపాడు. అతని కళ్లు ఆశ్చర్యంతో, ఆనందంతో ఆమెను ఆపాదమస్తకం పరికిస్తున్నాయి.

వసంత సిగ్గుతో తల వంచుకుంది. ''మీరు... మీరు... ఎప్పుడూ ఇలాగే వుండాలని ఎందుకనుకోరు? మిమ్మల్ని ఇలాగ చూడాలని నేను ఎంత కొట్టుకుపోతున్నానో మీకు తెలుసా?

మీకు రెండుసార్లు ఉత్తరాలు వ్రాశాను. అయినా సమాధానం లేదు. నేను మిమ్మల్ని ఎంతో ఇష్టపడుతున్నాను. మనస్ఫూర్తిగా మిమ్మల్ని వివాహం చేసుకోవాలని వుందని వ్రాశానుకదా!

మీ ఇంట్లో ఎవరూ లేరని తెలిసే ఇలాగ వచ్చాను. దయచేసి సంకోచాలు వదిలిపెట్టి, నాతో జీవితం పంచుకోండి. మన జీవితాలకొక గమ్యం ఏర్పరచుకుందాం. ఏమంటారు? నాతోపాటు ముందడుగు వేస్తారుకదూ!'' శరత్ మాటలు వసంతలో మరికొంత కంగారుని, భయాన్ని కలిగించాయి.

మీరు దయచేసి వెంటనే వెళ్లిపోండి. మా నాన్నగారుకానీ మా అన్నయ్యకానీ వచ్చారా విషయం

చాలా దూరం వెళుతుంది. ప్లీజ్ నా భయాన్ని అర్థం చేసుకుని వెళ్లిపోండి'' వసంత చేతులు జోడించి భయంగా అంది. ఆమె ఒళ్లంతా భయంతో వణికిపోతోంది.

వాళ్లు వస్తే మన పని సులభం చేసినవారవుతారు. రానీండి. ఎప్పటికైనా మీతో స్వయంగా ఈ విషయం మాట్లాడాలని ఎదురుచూస్తున్నాను'' శరత్ తాను వెళ్లిపోవడం ఇష్టంలేనివాడిలాగా నిలబడ్డాడు.

''వచ్చిన అతిథిని కూర్చోమనక తరిమివేస్తాననడం సబబా? నా ఉత్తరాలలోనైనా నా మనసు తెలియలేదా!'' శరత్ ప్రశ్నకలి సమాధానం చెప్పలేనిదానిలాగా చూసింది వసంత.

మీరు త్వరగా వెళ్లిపోండి. మాటలకి, హాస్యాలకి ఇది సమయంకాద. నన్ను బాధ పెట్టకండి'' వసంత కళ్లల్లోకి చూసిన శరత్ ఏమనుకున్నాడో కానీ ఆమెను సాలోచనగా చూస్తూ అన్నాడు.

నేను చెప్పిన విషయం ఆలోచిస్తానంటే వెళ్లడానికి నాకేం అభ్యంతరం లేదు. త్వరగా మీ నిర్ణయం తెలియజేస్తారుకదూ! శరత్ మాటలకు అలాగేనన్నట్లు తల ఊపింది.

ఆమెకి శరత్ అంత సాహసం చేస్తాడని తెలియదు. ఎవరికంటా తన అలంకరణను పడనీయకుండా వుండాలనుకున్న వసంత నిర్ణయం అతడివలన భగ్నమైపోయింది. ఇందాకటి కోరిక స్థానంలో కంగారు వసంతలో చోటు చేసుకుంది. శరత్ వెళ్లిపోయేవరకు ఓపిక పట్టి నిల్చుంది.

తలలో పూవులు తీసివేయబోతున్నదల్లా సర్పద్రష్టలాగా అలాగే నిలబడిపోయింది. అగ్నిహోత్రులుకి తన కళ్లు తనని మోసం చేస్తున్నట్లు అనిపించింది. తన పరువు ప్రతిష్ఠలు, ఆచార వ్యవహారాలు, అన్నీ వసంతరూపంలో కుప్పకూలిపోయినట్లు అన్పించసాగాయి. ఆయన పరశురాముడే అయ్యాడు.

పేరంటం ముగిశాక ఇల్లుచేరిన కామేశ్వరమ్మకు ఏం జరిగిందో అర్థమవలేదు. ఆవిడ ఎన్నిసార్లు పిలిచినా వసంత తన గది తలుపులు తీయలేదు. భర్త రౌద్రరూపం ఆవిడను భయపెట్టసాగింది.

తన గదిలో పడుకున్న వసంతకి కాలమే గిర్రున తిరిగినట్లు అనిపించసాగింది. ఆమె మనసు నిశ్చేష్టితమైపోయింది తండ్రి రెండు చేతులపై పెట్టిన వాతలు రంపపు కోతను కోస్తున్నాయి.

''ముండమోపికి ఇంత సాహసమా? ఇంటి

## భర్త

''మీరెన్ని సాధింపులు, వేధింపులు చేసినా మీవారు ఒక్కమాటకూడా తిరిగి అనరా. చిత్రంగా వుందే. దేవుడిలాంటి భర్త అన్నమాట ఆయన'' ఆశ్చర్యపోతూ కొత్తగా పక్కింట్లో దిగిన పంకజం అంది లలితమ్మతో.

''దేవుడా పాడా అదంతా నా కర్మ ఆయనకి బ్రహ్మచెముడు. ఒక్కమాట వినపడిచావదు'' చిరచిరలాడింది లలితమ్మ.

- లకనం మూర్తి (కాకినాడ)



సాంప్రదాయాన్ని మంటగలుపుదామని బయలుదేరావా? నీలాంటి బరితెగించిన కూతురిని అసలు బ్రతకనీయకూడదు. ఛీ... ఈ వెధవ బ్రతుకు బ్రతికేకన్నా వెళ్లి ఎందులోనైనా పడి ఛస్తే సరి.

తండ్రి ఒక్కొక్కమాటా ఒక్కొక్క శూలంలాగా గుచ్చుకుని ఆమె మనసుని తూట్లు పొడుస్తోంది. వసంత మనసు రోషంతో భగ్గుమంది.

తను చేసిన తప్పు ఏమిటి? ఆడదానికి పుట్టిన దగ్గరనుండి వచ్చినవేకదా బొట్టు, కాటుక. భర్త పోతే వాటికెందుకు దూరం చేస్తారు? ఇవి భర్తవలన రాలేదుకదా!

భార్యపోయి ముగ్గురు పిల్లలున్న తన తమ్ముడికి ఆయన బలవంతంగా మళ్లీ పెళ్లిచేయలేదా? తమ్ముడి జీవితం నిరర్థకమవకూడదని, తమ్ముడు ఒంటిరి బ్రతుకు బ్రతకలేడని అగ్గగ్గలాడాడుకదా! మరి కూతురి విషయంలో ఇంత సంకుచితుడా?

తన జీవితాన్ని తన ఇష్టం వచ్చినట్లు మలచుకునే హక్కు తనకి లేదా? ఇంత చిన్న వయసులో అరవై ఏళ్ల ముసలమ్మగా బ్రతకాలా?

వసంతకి తన అక్కగారి మాటలు గుర్తుకొచ్చాయి. ''నాన్నగారి మడి, ఆచారాలు చూసి మా అత్తగారు ఒక్కటే పొంగిపోతారమ్మా! నిప్పును కడిగే వంశం అని మెచ్చుకుంటూ ఇరుగుపొరుగులకి చెపుతారు'' పెద్ద కూతురి మాటలకు తల్లిదండ్రుల మొహాలలో గర్వరేఖలు...

వాళ్లు పదిమంది మెప్పుకోసం బ్రతుకుతారు. తాను మాత్రం... తాను మాత్రం జీవించడంకోసమే జీవితమనుకుంటుంది. వసంత తన చేతులవైపు చూసుకుంది.

ఈ సారహీనమైన బ్రతుకు తనకి వద్దు. బ్రతికిన నాలుగు రోజులూ కళకళలాడుతూ గడపాలి. తండ్రి, తల్లి తనను ఆదరించకపోయినా ఫర్వాలేదు. అర్థం చేసుకుంటే చాలు. అదే తనకి పదివేలు. తను తీసుకున్న నిర్ణయంపట్ల కలిగిన ధైర్యంతో ఆమె మొహం వింతకాంతితో ప్రకాశించసాగింది. తన ధ్యేయమేమిటో తెలిసిన వీరసైనికుడిలాగా ఆమె మరికొద్ది క్షణాల్లో ఉత్తరం వ్రాయడంలో నిమగ్నమైపోయింది.

★★★

